విలేకరులు కావలెను

ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

JBN NEWS 24/7

MOBILE : 8886090199, 9885211993,

# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక




అనంతపురం
శ్రీ సత్యసాయి
5

శనివారం 30 - 11 - 2024

# ఎంఎం హాళ్లి నూతన తారు రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి

- ఎంఎం హళ్లి లో తెదేపా నాయకులతో ఆనందోత్సవాల మధ్య తారు రోడ్డు ప్రారంభోత్సవం
- హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి తీరుతాం
- ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యం
- పరిశ్రమలు ఏర్పాటుతో యువతకు ఉద్యోగు అవకాశం కల్పిస్తా







కూడేరు, నవంబర్ 29 (అనంత ప్రభ)

కూడేరు మండలం ఎంఎం హళ్లిలో 1.99 కోట్లతో నిర్మించిన రోడ్డు ను శుక్రవారం రోజున రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్లు, మౌళిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా పని చేస్తామన్నారు. హంద్రీ నివా ద్వారా ప్రతీ ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఉరవకొండ నియోజకవర్గానికి మెదటి కూలిగా పనిచేస్తానని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని తెలిపారు. మంత్రిగా ఎక్కువ బాధ్యతలు పెట్టారని, సమయం అంతా విజయవాడ లో ఉన్నప్పటికీ నా గుండె చప్పుడు ఉరవకొండ నియోజకవర్గంలో ఉంటుందన్నారు. మీరిచ్చిన ఆశీర్వాదంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. త్వరలోనే ఉరవకొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాలకు తాగునీరు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. పరిశ్రమలను తీసుకువచ్చే యు-వతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఈ రెండు ప్రధాన అంశాల పైన పని చేస్తానన్నారు. 2009 ఎన్నికలలో తాను గెలవడానికి ఎంఎం హళ్లి గ్రామమే కారణమని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఎంఎం హళ్లి టిడిపి నాయకులు పూజారి రాజు, దేవేంద్ర, అరవకూరు మాజీ సర్పంచ్ ప్రసాద్, కూడేరు జయ ప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, బొమ్మయ్య, ఎంఎం హళ్లి వన్నూరు స్వామి, అక్కులన్న, ఎం. అక్కులప్ప, అరవకూరు కే. మల్లయ్య, తదితరులతో పాటు మండల టిడిపి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు

## గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం డ్రైనేజీలు, వీధి లైట్ల సమస్యలను కూడా పరిష్కరించలేకపోయారు



అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ)

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం డ్రైనేజీలు, వీధి లైట్ల సమస్యలను కూడా పరిష్కరించలేకపోయారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రుద్రంపేట పంచాయతీలో పర్యటించారు. ఇవాళ ఉదయం అంజనేయ స్వామి ఆలయం నుంచి ఆయన ఇంటింటికి వెళ్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా రుద్రంపేట పంచాయతీలో డ్రైనేజీలు, దోబిగాట్లు, రోడ్లు, వీధిలైట్ల సమస్యలు ఎక్కువగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీలు, మురుగునీరు ముందుకు వెళ్లక రోగాలు ప్రబలుతున్నాయని స్థానికులు వాపోయారు. రజకులు, దోబి గాట్ల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ కచ్చితంగా దోబి గాట్లు అదనంగా నిర్మించి, దానికి కాంపౌండ్ వాల్ కూడా ఏర్పాటు చేసా-మన్నారు. వీధి దీపాలు సరిగా వెలగక రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పగా.. వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పంచాయతీకి మొత్తం పది ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఐదేళ్లలో కనీసం ఒక కాలువ నిర్మించకుండా, డ్రైనేజీలు శుభ్రం చేయకుండా వైసిపి పాలన సాగిందన్నారు. ఇంత అధ్వాన్నమైన పరిస్థితి గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. మరోవైపు రుద్రంపేట పంచాయతీ నుంచి తగరకుంటకు వెళ్లే రోడ్డును కేవలం కంకర వేసి వదిలేసారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని త్వరలోనే రోడ్డును కూడా ప్రారంభిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రాధాన్యత వారిగా పరిష్కరిస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు ....

# ఉపాధి హామీ నిధులు నిర్వీర్యముకాకుండా కూలీలకు పనులు కల్పించి గిట్టుబాటు కూలి ఇవ్వాలి

శింగనమల, నవంబర్ 29 (అనంత ప్రభ)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులునిర్వీర్యంకాకుండా కూలీలకు పనులు కల్పించి వలసలను నివారించాలని శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి, సీపీఐ మండలకార్యదర్శి,(సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు) డీ.చిన్నప్ప యాదవ్ వ్యవసాయకార్మికసంఘము నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులుడిమాండ్ చేశారు. శింగనమలమండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం శింగనమలమండల నూతన కమిటీని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమానికి మునిస్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి, సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు డి.చిన్నప్ప యాదవ్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం శ్రీనివాసులు హాజరయ్యారు, తధనంతరము మాట్లాడుతూ! ఉపాధి హామీ నిధులు అభివృద్ధి పనులకు దారి మళ్లించకుండా కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని, డిమాండ్ చేశారు, ఉపాధి పనులు కల్పించనందున కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి ప్రమాదాలకు గురై ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఉపాధి పనులు కల్పించి కూలి రేట్లు పెంచి పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు, కరువుకు చిరునామా శింగనమల నియోజకవర్గం, ఇట్లాంటి పరిస్థితుల్లో ఉపాధి పనులు కల్పించకపోవడం శోచనీయమని, తక్షణమేవ్యవసాయకార్మికులకు ఉపాధి పనులు కల్పించాలని, డిమాండ్ చేశారు.



ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం శింగనమల మండలనూతన కమిటీ ఎన్నిక మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘంశింగనమల మండల అధ్యక్ష కార్యదర్శులుగా మునిస్వామి, ఓబులపతి, సహాయ కార్యదర్శిలుగా రూప్లా నాయక్, చితంబరప్ప లను, మండలకార్యవర్గ సభ్యులు గా జయరాంనాయక్,అదెన్న,రామాంజినేయిలు,కిష్టా,తాతయ్య,నారాయణస్వామి,వెంకటరాముడు,బాలిరెడ్డి లను ఎన్నుకున్నారు,

ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, సీపీఐమండలకార్యవర్గసభ్యులు, మధు యాదవ్, చేనేతమధు,చంద్రశేఖర్, నేత కార్మిక సంఘంనేసే మధు, రామ సుబ్బారెడ్డి, రామాంజనేయులు, నారప్ప, వెంకట రాముడు,తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అనంత ప్రజలు తాగునీటి ఇబ్బందులు

అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ)

ముద్దలాపురం వద్ద 16ఎం.ఎల్.డి కెపాసిటీ వాటర్ ప్లాంట్ ట్రైల్ రన్ ప్రారంభం

అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ట్రైల్ రన్ ను ప్రారంభించిన దగ్గుపాటి ప్రసాద్ గతంలో 61ఎం.ఎల్.డి కెపాసిటీ మాత్రమే ఉండేది. 2017లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అదనంగా 16ఎం.ఎల్.డి ప్లాంట్ మంజూరు చేశారు. గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా పనులు జరగలేదు. కూటమి వచ్చిన ఐదు నెలల్లోనే ప్లాంట్ పూర్తి చేశాం. దీని ద్వారా నగరంతో పాటు నారాయణపురం పంచాయతీ దాహార్తి తీరుస్తాం. మోటార్ల మరమ్మతులు



చేసి.. తాగునీటి అంతరాయం లేకుండా చేస్తాం. అర్బన్ ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు రానివ్వం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు

## శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎం ఆదినారాయణ

శింగనమల, నవంబర్ 29 (అనంత ప్రభ)

అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఎం.ఆదినారాయణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం పనిచేసిన కార్యకర్తలను గుర్తించి వారికి సరైన గౌరవం ఇవ్వడం మన నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ కష్టపడిన కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వడం మన తెలుగుదేశం పార్టీకే సాధ్యం అన్నారు ఈ కార్యక్రమంలో



తెలుగు యువత మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, డీలర్లు కే సత్యనారాయణ, మసూద్ వలి, నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు వెంకటప్ప, తాడిమర్రి సురేంద్ర, చితంబరప్ప, సోమనపల్లి ప్రసాద్, కడియాల ఆనంద్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి కి గజమాలతో స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ శశాంక్ చౌదరి

ఆత్మకూరు, నవంబర్ 29 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం ఎంఎం హళ్లి గ్రామం నుంచి రాప్తాడు నియోజకవర్గం సిద్దారాంపురం వరకు నిర్మించిన తారు రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్దరాంపురం మాజీ సర్పంచ్ శశాంక్ చౌదరి రాష్ట్ర ఆర్థిక మంత్రి కి గజమాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక మంత్రి మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం మరియు రాప్తాడు నియోజకవర్గాల మీదుగా వెళుతున్న హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి తీరుతామని మంత్రి అన్నారు. అన్ని గ్రామాలకు ప్రతి ఎకరాకు త్రాగు సాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రజలకు అభివృద్ధి పనులు చేయడానికి మొదటి కూలి నెంబర్ వన్ నేనేనని ఆయన అన్నారు. అదేవిధంగా కూడేరు మండలం నందు స్థానిక మండల పరిధిలోని ఎంఎం హళ్లి గ్రామం నుండి ఆత్మకూరు మండలం సిద్ధలాపురం గ్రామం వరకు 1.99 పి ఆర్ నిధులతో పూర్తి చేసిన బీటీ రోడ్డు ను శుక్రవారం రోజున ఆయన ప్రారంభించారు. మంత్రిగా ఎక్కువ బాధ్యతలు ఉన్నా సమయం అంతా విజయవాడ లో ఉన్నప్పటికీ నా గుండె చప్పుడు రాష్ట్ర ప్రజల అభివృద్ధి పైనే



ఉంటుందన్నారు. నూతన పరిశ్రమలను తీసుకు వచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ తో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ శశాంక్ చౌదరి కోమలపాటి రమేష్ బాబు, ఇరుముడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా జడ్జిని కలిసిన బహుజన్ లాయర్స్ ఫోరం సభ్యులు

అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా జడ్జి శ్రీనివాసులు గారిని అనంతపురం బహుజన్ లాయర్స్ ఫోరం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి రాజ్యాంగ పీఠికను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నారాయనప్ప జిల్లా జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విధంగానే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మరియు రాష్ట్రంలోని అన్ని జిల్లా కోర్టు ప్రాంగణాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అనంతపురం జిల్లాలోని అన్ని కోర్టు హాలుల యందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కూడా ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగినది. ఇదే విషయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి విన్నవిస్తామని తెలియజేశా-



-రు. జిల్లా జడ్జిని కలిసిన వారిలో బహుజన లాయర్స్ ఫోరం గౌరవ అధ్యక్షులు బడిగి నారాయణ, బహుజన లాయర్స్ ఫోరం అనంతపురం జిల్లా అధ్యక్షుడు మూర్తి, జనరల్ సెక్రెటరీ మహేశ్వరి, న్యాయవాదులు హరిప్రసాద్, గంగప్ప,రమేష్ మరియు జయరాజు తదితరులు కలవడం జరిగింది.

AP 4PG 30 11 2024 saturday qxp_Layout 1 29-11-2024 09:39 PM Page 2



## లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు



యాడికి, నవంబర్ 29 (అనంత ప్రభ)

లీగల్ మెట్రాలజీ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్రిష్టిపాడు హైవే నందు మొక్కజొన్న తూకాల త్రాసు తనిఖీ చేయగా సీలు వేయనందున కేసు నమోదు చేసి త్రాసు జప్తు చేశారు, ఎరవుల దుకాణం లందు తక్కువ తూకాలు ఉన్నందున 25 వేల రూపాయలు మరియొక చోట సీలు లేనందున ఐదువేల రూపాయలు మరియు గ్యాస్ బండి నందు సీల్ టైమ్ అయిపోయినందున 5000 రూపాయలు అపరాధ రుసుం విధించారు, ఈ సందర్భంగా గుంతకల్ లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వై జి శంకర్ మాట్లాడుతూ రైతులను మోసగించి తూకాలు నందు ఎక్కువ పరిమాణంలో ధాన్యం తీసుకున్న లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పురోహితుడు



యాడికి, నవంబర్ 29 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కోటవీధిలో ఉన్న గ్రామ పురోహితుడు చిన్న నరసింహయ్య స్వామి చిన్న కొడుకు రామేశ్వరయ్య స్వామి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు, ఆయన అంత్యక్రియలకు గాను యాడికి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ప్రధాన అర్చకుడు అయిన హరి స్వామి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశాడు

## కేజీబీవీ లో లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



యాడికి, నవంబర్ 29 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని వేములపాడు గ్రామం నందు గల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో లింగ వివక్షత నిర్మూలనపై వైద్యాధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ విజయభాస్కర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులు సమానమని, విద్యార్థులు విద్యార్థి దశ నుంచే కష్టపడి చదువుకోవాలని, నేటి సమాజంలో మహిళలు దేనిలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారని, లింగ వివక్షతను ఎదుర్కొంటున్న వారుంటే తమ దృష్టికి తేవాలని, బాల్య వివాహాలు చేసుకుని భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని, సరైన వివాహ వయస్సు ఆడపిల్లలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలని దీనిని అతిక్రమించిన వారు చట్టరీత్యా శిక్షార్హులని తెలిపారు, ముఖ్యంగా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేయరాదని కేవలం పిండం యొక్క ఆరోగ్య పరిస్థితి మాత్రమే తెలుపవలెనని ఆడపిల్ల ఆణిముత్యం అని, ఆడపిల్లను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం ఎదగనిద్దాం అని తద్వారా సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి నిర్మల, రాయల చెరువు పి హెచ్ సి సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్, ఏఎన్ఎం విజయలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన టిడిపి ఎమ్మెల్యేలు



శింగనమల, నవంబర్ 29 (అనంత ప్రభ)

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని బొమ్మనహల్ మండలం,నేమకల్లు గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా. ముఖ్యమంత్రి దిగే హెలిప్యాడ్ స్థలం ను నియోజకవర్గ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ,ఎమ్మెల్యేలు యం.యస్. రాజు , అమిలినేని సురేంద్ర బాబు దగ్గుపాటి ప్రసాద్ కలిసి పరిశీలించిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .ఎక్కడ కూడా భద్రత లోపం లేకుండా,అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లు పంపిణీ కార్యక్రమంను,అలాగే ప్రజా వేదిక సభను విజయవంతం చేయడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిపారు.అనంతరం నేమకల్లు గ్రామంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ దేవర నేమకల్లు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి,స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఎంఎం హళ్లి ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి గౌస్ మహమ్మద్



కూడేరు, నవంబర్ 29 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఎంఎం హళ్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి గౌస్ మహమ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటిగా పాఠశాల సందర్శన చేసి ఉపాధ్యాయులు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల హాజరుపట్టికపరిశీలించారు,పాఠశాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగింది, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలనీ తెలియజేశారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకమైన కార్యచరణ రూపొందించుకొని వారిపై శ్రద్ధ చూపించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు, విద్యాశాఖ వినూత్న కార్యక్రమాలు టీచింగ్ అట్ రైట్ లెవెల్, టీచ్ టూల్ వంటి కార్యక్రమాలతో విద్యార్థులలో బోధనపై ఆసక్తి కల్పించవచ్చని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ప్రకారం భోజనం విద్యార్థినీ విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందచేయాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్,గౌస్,నరసింహులుపాఠశాల విద్యా కమిటీ చైర్మన్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కుండా నరసింహులు 13వ వర్ధంతి సందర్భంగా చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో అన్నదానం






యాడికి, నవంబర్ 29 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కుండా నరసింహులు 13వ వర్ధంతి సందర్భంగా అతని భార్య కుండా చౌడమ్మ ( విశ్రాంత ఉపాధ్యాయురాలు) ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆశ్రమ ప్రెసిడెంటు పామిశెట్టి బాలయ్య, మండల కేంద్రానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో పలువురు మాట్లాడుతూ యాడికి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ సెక్రటరీగా పని చేసిన స్వర్గీయ కుండా నరసింహులు రైతులకు అందించిన సేవలను కొనియాడారు, రైతులకు రుణ సదుపాయం కల్పించడంలో,విత్తన పంపిణీ కార్యక్రమాలలో ఆయన సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుండా నరసింహులు కుమారుడు లక్ష్మీనారాయణ, కోడలు రమాదేవి, మనవడు సాయి నృసింహ, చింతా ఓబుల కొండయ్య, లింగం చంద్రశేఖర్, దాసరి కృష్ణ, చారుగుండ్ల చెన్నప్ప, చింతా వెంకటయ్య, కాల్వ శ్రీనివాసులు, గుండా నారాయణస్వామి,సంజీవ నాయుడు, హేమాద్రి, మాదన పుల్లయ్య, నీలూరు తిరుపతయ్య, పామిశెట్టి రామాంజనేయులు, మురళి, వసంతం రామాంజనేయులు, జుజారే రాజు, పొందే ఈశ్వర్ తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

## ఎస్ఆర్ఐటి విద్యార్థుల ఉద్యోగ జాతర టిసిఎస్ కంపెనీలో 138 మందికి ఉద్యోగాలు



శింగనమల, నవంబర్ 29 (అనంత ప్రభ)

బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం నందు ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ( అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలోని 2025 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ కు చెందిన 138 మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టీసీఎస్ లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు.

138 మందిలో ఇద్దరికి ప్రైమ్ ఆఫర్ తో ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.9 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు వచ్చాయి. డిజిటల్ ఆఫర్ తో 21 మందికి సంవత్సరానికి రూ.7 లక్షల ప్యాకేజ్ తో, నింజా ఆఫర్ తో 115 మందికి సంవత్సరానికి రూ. 3 లక్షల ప్యాకేజ్ తో ఉద్యోగ అవకాశాలు వచ్చినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాలలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశాలు పొందడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం అందించిన ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా చదువుకొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఎక్కువమంది ఉన్నారన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే చదువే మార్గమన్నారు. ఉద్యోగాలు సాధించిన వారిని మరి కొంతమంది విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రముఖ గ్లోబల్ ఐటి సేవల కంపెనీలలో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%ఙజా%)లో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది.

విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు ఉద్యోగం సాధించడానికి కృషి చేసిన ఎస్ఆర్ఐటి యాజమాన్యానికి మరియు బోధకులకు ధన్యవాదాలు తెలిపారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చిన తమకు కళాశాల యాజమాన్యం చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకొని ఉన్నత స్థాయికి తీసుకొచ్చినందుకు రుణపడి ఉంటామన్నారు

## ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నీ ఐకమత్యంతో విజయవంతం చేయండి

- ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల టోర్నీ లైవ్ స్ట్రీమింగ్ అంకుశం న్యూస్ ను ప్రారంభించిన మచ్చా రామలింగారెడ్డి
- ఉద్యోగస్తుల టోర్నీ ఆర్గనైజింగ్ కమిటీ ఎన్నిక
- మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు ఏపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్



అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆర్డిటి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో టోర్నీలో పాల్గొనాలని ఏ.పి.వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి పిలుపునిచ్చారు

అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఏపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ లైవ్ స్ట్రీమింగ్ అంకుశం న్యూస్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు అధ్యక్షత వహించారు లైవ్ స్ట్రీమింగ్ అంకుశం న్యూస్ పోస్టర్ ను మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆవిష్కరించారు

మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగస్తులు ఐకమత్యంతో ఈ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని కోరారు అంకుశం న్యూస్ లో మొట్టమొదటిసారిగా ఉద్యోగస్తుల టిక్కెట్లు టోర్నమెంట్ మ్యాచులను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ చేస్తున్న ప్రయత్నం పట్ల ఆర్గనైజింగ్ కమిటీని మచ్చా అభినందించారు

ఈ సందర్భంగా ఫాదర్ ఫెర్రర్ క్రికెట్ టోర్నమెంట్ ను విజయవంతం చేయడానికి నూతన ఆర్గనైజింగ్ కమిటీని మచ్చా రామలింగారెడ్డి ఎన్నిక చేశారు.

ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ

నాగ ప్రసాద్, ఇలియాజ్, బాలాజీ నాయక్,తిమ్మరాజు, జి.మారుతి,మురళీమోహన్

హుస్సేన్, సతీష్ ,డాక్టర్ రామాంజనేయులు,డాక్టర్ గంగాధర్,శ్రీకాంత్,డి.గంగాధర్,

శంకర్, మురళి,ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం (01/12/2024) మ్యాచ్ ల వివరాలు

గ్రౌండ్-ఏ 09.00 ఉదయం

జేఎన్టీయూ వర్సెస్ పంచాయతీరాజ్

01.00 మధ్యాహ్నం అడ్వకేట్స్ జట్టు వర్సెస్ పోస్టల్ డిపార్ట్మెంట్

గ్రౌండ్- బి

01.00 మధ్యాహ్నం అనంతపురం ఆర్టీసీ వర్సెస్ కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్

## సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలలో అర్బన్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి పెద్దపీట



అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ)

అడిగిన వెంటనే లబ్ధిదారులకు చెక్కులు మంజూరు చేస్తున్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు

అర్బన్ నియోజకవర్గంలోని 5మంది బాధితులకు 8 లక్షల 28 వేల రూపాయల చెక్కులు పంపిణీ

ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు చెప్పిన లబ్ధిదారులు

ఖరీదైన చికిత్సలు పొందిన పేదలకు సీఎంఆర్ అండగా నిలుస్తోంది

పార్టీలు చూడకుండా లబ్ధిదారులకు డబ్బులు ఇస్తున్న ప్రభుత్వమిది. ఎమ్మెల్యే దగ్గుపాటి గారు

## జల్లిపల్లి ఎరికిల రమేష్ కి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన మంత్రి పయ్యావుల కేశవ్



కూడేరు, నవంబర్ 29 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామానికి చెందిన ఎరికిల రమేష్ కి శుక్రవారం సీఎంఆర్ఎఫ్ 1,43,502 రూపాయలు చెక్కును రాష్ట్ర వాణిజ్య పన్నుల ఆర్థిక శాఖ మంత్రి చేతుల మీదుగా రైతుకు అందజేశారు, ఈ కార్యక్రమంలో జల్లిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రకుమార్,రామన్న,మేకల నాగరాజు, సిరప్ప నాగరాజు, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ నుండి ఎఎస్ఐ గా పదోన్నతి పొందిన తిమ్మరాజులు



శింగనమల, నవంబర్ 29 (అనంత ప్రభ)

శింగనమల మండలంలోని పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తిమ్మరాజులు ఎఎస్ఐ గా పదోన్నతి పొందారు.పదోన్నతి పొందిన తిమ్మరాజులుకు శింగనమల సీఐ కౌలుట్లయ్య,ఎస్సై శరత్ చంద్ర, తోటి సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## కూడేరు నూతన సీఐ రాజును కలిసిన తెదేపా నాయకులు



కూడేరు, నవంబర్ 28 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు నూతన సీఐగా రాజు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం రోజున తెలుగుదేశం గ్రామ కమిటీ నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూడేరు టౌన్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



AP 4PG 30 11 2024 saturday qxp_Layout 1 29-11-2024 09:39 PM Page 3



## జల్లిపల్లి ఎరికిల రమేష్ కి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన మంత్రి పయ్యావుల కేశవ్



కూడేరు, నవంబర్ 29 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామానికి చెందిన ఎరికిల రమేష్ కి శుక్రవారం సీఎంఆర్ఎఫ్ 1,43,502 రూపాయలు చెక్కును రాష్ట్ర వాణిజ్య పన్నుల ఆర్థిక శాఖ మంత్రి చేతుల మీదుగా రైతుకు అందజేశారు, ఈ కార్యక్రమంలో జల్లిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రకుమార్,రామన్న,మేకల నాగరాజు, సిరప్ప నాగరాజు, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత పోషకాహార భోజనం..



గుత్తి, నవంబర్ 29 (అనంత ప్రభ)
గుత్తి ప్రభుత్వా సుపత్రి నందు గుమ్మనూరు నారాయణస్వామి గారి భార్య త్రివేణి గారి జ్ఞాపకార్థం గర్భిణీ స్త్రీలకు ప్రతి శుక్రవారం రోజున ఉచిత పోషకా భోజనం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి తనయుడు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మరియు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు..

## చేతన్ కుమార్ ను అతి దారుణంగా రంపంతో గొంతు కోసిన కిరాతకుడు



మడకశిర, నవంబర్ 29 (అనంత ప్రభ)
సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఆమీదాలగొంది గ్రామంలో చేతన్ అనే 8 వ తరగతి చదువుతున్నా బాలుడిని కిడ్నాప్ చేసి , కర్ణాటక సరిహద్దు పావగడ,అటవీ ప్రాంతంలో హత్య చేసిన సంఘటన బాధాకరమని. కుటుంబ సభ్యులు ప్రజలు, తీవ్రంగా ఖండించారు,మడకశిర నియోజకవర్గంలో ఇలాంటి దుర్మార్గపు సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
బాలుడి హత్య కేసును 12 గంటల్లో చేదించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐలు, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేసారు.ఇలాంటి దుర్మార్గపు సంఘటనపై ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని బాలుడి కుటుంబ సభ్యులకు అదేవుడు మనోధైర్యని ఇవ్వాలని ప్రార్థిస్తూ ఆ కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు .

## జూడోలో ఏవిఆర్ స్కూల్ బంగారు పతకాల పంట





- విద్యార్థులతో అమర్యాదగా మాట్లాడటం
- విద్యా చట్టం సెక్షన్ 17 ప్రకారం నేరమే.
- దళిత గిరిజన విద్యార్థుల పట్ల అనుచిత ప్రవర్తన.


ఉరవకొండ, నవంబర్ 29 (అనంత ప్రభ)
ఇటీవల ఉరవకొండలో జూడో అనంతపురం జోనల్ లెవెల్ స్థాయి పోటీలు స్థానిక జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జూడో టోర్నమెంటు జరిగింది టోర్నమెంట్లో ఏ వి ఆర్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ , అన్నింట మొదటి స్థానం నిలిచింది.ఫస్ట్ ప్లేస్ నిలవడం జరిగింది 200 మంది విద్యార్థిని విద్యార్థులను పాల్గొన్నారు.ఏవిఆర్ పాఠశాల విద్యార్థులు ఏడు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, ఐదు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. 52 పాయింట్లు దక్కించుకొని ఏవిఆర్ స్కూల్ విద్యార్థులు ఓరల్ ఛాంపియన్షిప్ దక్కించుకొంది. వివరాలు ఇలా ఉన్నాయి.
గోల్డ్ మెడల్ పొందిన విద్యార్థులు (1) ఎస్ .గౌస్ 25 కేజీలు విభాగంలో గోల్డ్ మెడల్ (2) నటరాజ్ 45 కేజీలు విభాగంలో గోల్డ్ మెడల్ (3) బి హర్ష 55 కేజీలకు భాగంలో గోల్డ్ మెడల్(4) నాసిర్ 50 కేజీలు విభాగంలో గోల్డ్ మెడల్ (5) ప్రణయ్ 100 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ (6 ) టోనియా 60 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్,
(7)యశ్వంత్ 35 కేజీలు విభాగంలో గోల్డ్ మెడల్ పొందగా,ఆకాష్ 50 కేజీలు విభాగంలో సిల్వర్ మెడల్ తరుణ్ కుమార్ 55 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ శ్రీ రేవంత్ 30 కేజీల విభాగంలో బ్రాంచ్ మెడల్ .మంజునాథ్. 25 కేజీలు విభాగంలో బ్రాంచ్ మెడల్ ఎం అఖిఫ్ 30 కేజీల విభాగంలో బ్రాంచ్ నాగ సుబ్రహ్మణ్యం 66 కేజీలకు విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఫస్ట్ సెకండ్ ప్లేస్ వచ్చిన వాళ్ళు అనంతపురం ఆర్ డి టి స్టేడియంలో జరిగే సెంటర్ జోన్ పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్, కోచ్ వై. పురుషోత్తం తెలిపారు. విద్యార్థులను హెచ్ యం విక్రమ్, సిబ్బంది అభినందించారు.ఈ సమావేశంలో ఏవిఆర్ స్కూల్ టీచర్స్ మాధవి. సబీనా స్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ..



పామిడి, నవంబర్ 29 (అనంత ప్రభ)
ఎన్టీఆర్ బరోసా పించను పంపిణీ లో భాగంగా డిసెంబర్ 1వ తేది ఆదివారం సెలవు కావడంతో ఈ నెల 30వ తేదీన అనగా రేపటిరోజు శనివారం ఉదయం 6.00 గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కావున పట్టణ పించను దారులందరూ రేపటిరోజున తమ ఇంటి వద్ద అందుబాటులో వుండి పించను తీసుకోవాలని పామిడి ఎంపీడీవో తేజోజ్ఞ ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. పెన్షన్ల పంపిణీ పకడ్బంధీగా జరిగేందుకు సచివాలయ ఉద్యోగుల ద్వారా అన్ని విధాలా చర్యలు చేపట్టామన్నారు. డిసెంబర్ 1వ తేదీ న పెన్షన్ పంపిణీ రోజు సెలవు కాగా పెన్షన్ మీదనే ఆధారపడ్డ లబ్దిదా రులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఒక రోజు ముందుగా పెన్షన్ పంపిణీ చేపడుతుందన్నారు. అందువల్ల లబ్దిదారులంతా శనివారం అందు బాటులో ఉండాలని సచివాలయ ఉద్యోగులు పెన్షన్పంపిణీ చేస్తారని సాంకేతిక సమస్య ఉత్పన్నమైతే లబ్దిదారులు ఆందోళన చెందవద్దని తిరిగి సోమవారం కూడా పించను పంపిణే చేస్తామని వెల్లడించారు..

## ఘనంగా అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం ఆవిర్భావ దినోత్సవం..




పామిడి, నవంబర్ 29 (అనంత ప్రభ)
విజయవాడ నగరంలోని సన్ స్క్వేర్ హెూటల్ నందు అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం ఆరవ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఆ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మనవల ఆంజనేయులు మాట్లాడుతూ అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి ఆరు సంవత్సరాల లో ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలుస్తూ, ఎన్నో కార్యక్రమాలను విజయవంతం చేస్తూ, నిరుపేదలకు న్యాయం జరిగే విధంగా అండగా నిలుస్తూ ఉన్నామని తెలపడం జరిగింది. జాతీయ అధ్యక్షుడు మనవల ఆంజనేయులు ఆధ్వర్యంలో పేరం శివ నాగేశ్వరరావు జాతీయ కార్యదర్శి రిపబ్లికం పార్టీ ఆఫ్ ఇండియా ముఖ్య అతిథిగా శ్రీనివాసరావు ఆల్ ఇండియా పోస్టల్ ఆర్ ఎం ఎస్ ఏపీ సర్కిల్ సెక్రెటరీ విజయవాడ లాల్ ప్రధాన కార్యదర్శి ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ పుచ్చకాయల సుహాసిని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఐ ఎన్ కె సురేష్ బాబు జాతీయ ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వీరి అంతా ముఖ్య అతిథులుగా హాజరైనారు. అఖిలభారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తలారి మురళీకృష్ణ ఉపాధ్యక్షుడు సంఘ సభ్యులంతా హాజరై ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేశారు..

## జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం



అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ)
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిఆర్సీ) సమావేశంలో పాల్గొన్న గౌరవ జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్గారు , గౌరవ రాష్ట్ర ఆర్థిక %ు% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,, జిల్లా ఎస్పీ పి.జగదీష్,అనంతపురం మేయర్ వసీం, , తదితరులు..
ఇందులో ముందుగా శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ఆర్థిక మంత్రి, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, ఐసిడిఎస్ పిడి బియన్.శ్రీదేవి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిపిఓ నాగరాజునాయుడు, హెచ్.ఎల్.సి. ఎస్ఈ రాజశేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఏపీఎస్పీడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిసిఓ అరుణకుమారి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వేంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్తీక మాస సామూహిక వనభోజనాలు..



పామిడి, నవంబర్ 29 (అనంత ప్రభ)
పామిడి పట్టణము నందు భావసార క్షత్రియ సమాజ్ బంధుమిత్రులు అందరు కలిసి ప్రతి కార్తీకమాసం సామూహిక వనభోజనాలు జరుపుకుంటారు.అలాగే ఈ సంవత్సరం కుడా శుక్రవారం కార్తీక మాసం వనభోజనాలు రామేశ్వర దేవాలయం (సింగరప్పకొండ) నందు భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా భావసార క్షత్రియ సమాజ్ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీక మాసం రోజున భావసారక్షత్రీయ సమాజ్ బంధు మిత్రులందరికీ సపరి వారి కుటుంబ సమేతంగా కార్తీక మాస సామూహిక వనభోజనాలను జరుపుకున్నామని తెలపడం జరిగింది.

## నిరుపేదల ఆశాజ్యోతి వై వెంకట్రామిరెడ్డి - ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు..



గుంతకల్లు, నవంబర్ 29 (అనంత ప్రభ)
గుంతకల్ నియోజకవర్గం లో వెంకట్రామిరెడ్డి అన్న సేవలు మరవలేనివని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు అన్నారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ వై వెంకట్రాంరెడ్డి కి మొదటగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అంతేకాకుండా 1983లో బెంగుళూరులోని సెయింట్ జోసెఫ్ ఆర్ట్స్ కాలేజీ , బెంగుళూరు విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ బి.ఎ పూర్తి చేసాడు.ప్రాథమికంగా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినారన్నారు.వెంకటరామిరెడ్డి తండ్రి భీమ్ రెడ్డి ఉరవకొండ మాజీ శాసన సభ్యులు పేదల బాంధవుడు వెంకట్రాం రెడ్డి వైఎస్సార్సీపీ పార్టీతో ఆయన రాజకీయ యాత్ర ప్రారంభించారన్నారు.గుంతకల్ నియోజకవర్గానికి వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్గా వెంకటరామిరెడ్డి అన్న ఉన్నారు.
2019లో అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం, వైఎస్సార్సీపీ నుంచి శాసనసభ సభ్యునిగా ఎన్నికయ్యారన్నారు.
గతంలోనే గుంతకల్లో వైఎస్సార్సీపీ సపోర్టు స్కీమ్ను ప్రారంభించి తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో వైవీఆర్ ద్వారకా సోదరీమణులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారన్నారు.ముస్లిం శ్మశానవాటికకు 2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసేలా కృషి చేశారన్నారు.గుంతకల్లు నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని 2 అంబులెన్స్లు వై.వెంకట్రామిరెడ్డి అంబులెన్స్లను ప్రజల సౌకర్యార్థం సొంత నిధులతో అందించారన్నారు. అదేవిధంగా పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ యాభై పడకల ఆసుపత్రిగా నిర్మించారన్నారు. గుంతకల్లు, గుత్తి,పామిడి లో సిసి రోడ్ల నిర్మాణాలు ఎన్నో చేపట్టారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేశారన్నారు..

## విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపాల్




- విద్యార్థులతో అమర్యాదగా మాట్లాడటం
- విద్యా చట్టం సెక్షన్ 17 ప్రకారం నేరమే.
- దళిత గిరిజన విద్యార్థుల పట్ల అనుచిత ప్రవర్తన.

ఉరవకొండ, నవంబర్ 29 (అనంత ప్రభ)
ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ విద్యార్థులను వేధిస్తున్నారంటూ బాధిత విద్యార్థులు విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
రంగుల ఆరోపిస్తూ 15మంది విద్యార్థుల చేత శుక్రవారం గుంజీలు తీయించారు
మరి కొందరి చేత గోడ కుర్చీ లు, ఒంటి కాలు మీద నిలుచో బెట్టి శిక్షలు అమలు పరచారు.
విద్యాహక్కు చట్టం ప్రకారం సెక్షన్ 17 మేరకు కొట్టటం తిట్టటం,వేధించడం, శారీరక మానసిక వేధింపులకు పాల్పడటం నేరమే అవుతుంది.
సాధారణంగా రంగుల దుస్తులతో కళాశాలకు వచ్చారంటే దోబీకి వేయటంతో అలా రావాల్సి వస్తోందని ఎంత చెప్పినా వినిపించుకోవటం లేదు. ఇక ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల అమర్యాదగా మాట్లాడుతోందనిపలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రేయ్ అరేయ్ తురే లాంటి భాషనే కాకుండా నానా దుర్భాషలాడుతున్నట్లు విద్యార్థులు వాపోయారు.
గ్రామీణ విద్యార్థులు బడివస్సుకు రావద్దని ఇతర బస్సులకు కళాశాల వేలకే రావాలంటూ హుకుం జారీ చేశారు. క్యారేజీ ఇతరత్రా కారణాలతో ఆలస్యమైతే చుక్కలు చూపిస్తున్నారు. అయితే ప్రిన్సిపాల్ మాత్రం9:.30 గంటలకు వస్తూ సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి వెళ్ళిపోతోంది. విద్యార్థులను మాత్రం స్టడీ అవర్ ముగించుకొని వెళ్లాలని ఆదేశిస్తున్నారు.
వజ్రకరూరు మండలం వెంకటం పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ నాయక్ అనే విద్యార్థి ప్రిన్సిపాల్ కు ఎదురు చెపారని ఆరోపణతో టిసి ఇచ్చి పంపించారు.
బాల బాలికల రెండూ కళాశాల కు ఒకే ప్రిన్సిపాల్ వ్యవహారిస్తున్నారు. బాలికలు రంగుల దుస్తులతో పట్టించుకోని ప్రిన్సిపాల్, బాలుర విషయం లో తార తమ్యం చూపిస్తోంది.
సీటు కోసం వచ్చే విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహణ: సీటు కోసం వచ్చే విద్యార్థులకురాత పరీక్ష నిర్వహిస్తోంది. రాత పరీక్షల ద్వారా ప్రవేశాలు కూడదని విద్యా హక్కు చట్టం చెబుతోంది. ప్రవేశాలు కల్పించాలి. అలాగే దళిత గిరిజనుల పట్లరిజర్వేషన్ పాటించాలి.అయితే రాత పరీక్షలు నిర్వహిస్తూ సిఫారసు ప్రాతిపదికన ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
దీపావళి పండుగ సందర్భంగా కాలేజి తమ సొంతంగా భావించి టపాసుల విక్రయాలకు డబ్బులు వసూలు చేసి విక్రయ అనుమతులు ఇచ్చారు.
రంగుల దుస్తులు వేసుకొని వచ్చిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తే సరిపోతుంది. అలాకాకుండా శారీరక, మానసిక వేధింపులకు గురి చేయటం, విద్యార్థుల పట్ల అమర్యాదగా మాట్లాడటం చట్ట వ్యతిరేకమే.
క్రమశిక్షణ గాడి తప్పితే, గాడిలో పెడితే ఎవరైనా హర్షిస్తారు. అంతేగానివిద్యార్థులను వేధింపులకు గురి చేయటం, అమర్యాదగా మాట్లాడటం హే ఏమైనా చర్య. ముఖ్యంగా దళిత గిరిజనుల పట్ల ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరుపై విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రిన్సిపాల్ అక్రమాలపై, నాడు నేడు లో జరిగిన పనులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వారికి ఫిర్యాదు చేసినట్లు విద్యార్థి సంఘాలు తెలిపారు




# బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్‌లో ఇస్మార్ట్ పోరి సెగలు.. అక్కడ ముడి విప్పిందో అంతే!



తెలుగు సినీ పరిశ్రమలో కన్నడ భామల హవా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అనుష్క శెట్టి, రష్మిక మందన్న, అషికా రంగనాథ్, శ్రీలీల, ప్రియాంక మోహన్ తదితరులు టాలీవుడ్‌ను ఏలుతున్నారు. ఈ కోవలోకే వస్తారు నభా నటేష్. చూడచక్కని అందం, మెస్మరైజింగ్ లుక్‌తో తెలుగు ప్రక్షకులకు బాగా దగ్గరయ్యారు నభా. అయితే ఏమైందో ఏమో కానీ ఈ ముద్దుగుమ్మ తెలుగు సినిమాలలో కనిపించడం లేదు

11 డిసెంబర్ 1995న కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పట్టణం శృంగేరీలో జన్మించారు నభా నటేష్. ఉడిపిలోని ఎన్ఎంఏఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేశారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ వైపు వచ్చిన నభా.. భరత నాట్యం, వెస్ట్రన్ డ్యాన్స్‌లలో ప్రావీణ్యం సంపాదించారు. ప్రకాష్ బెలావడి అనే జాతీయ అవార్డ్ అందుకున్న దర్శకుడు ఈమె కెరీర్‌ను మలుపు తిప్పి సినీ జీవితం వైపు బలమైన అడుగులు వేయించారు.

19 ఏళ్ల వయసులో కన్నడ అగ్ర కథానాయకుడు శివ రాజ్ కుమార్ హీరోగా వచ్చిన వజ్రకాయలో హీరోయిన్‌గా నటించే అవకాశాన్ని అందుకున్నారు నభా నటేష్. ఈ సినిమా ఏకంగా 100 రోజులు ప్రదర్శింపబడటంతో పాటు వసూళ్ల వర్షం కురవడంతో తొలి చిత్రంతోనే నభా నటేష్ లక్కీ హ్యాండ్ అనిపించుకున్నారు. తర్వాత సాహెబాలో నటించిన నభా నటేష్ .. 2018లో సుధీర్ బాబు హీరోగా వచ్చిన నన్ను దోచుకుందువటే మూవీ ద్వారా తెలుగు వారిని పలకరించారు.

తన క్యూట్ లుక్స్, నటనతో టాలీవుడ్ డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కళ్లలో పడిన నభా నటేష్ .. ఆయన దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్‌లో ఛాన్స్ అందుకున్నారు. ఇందులో నటన, డ్యాన్స్, డైలాగ్‌లలో ఇరగదీసిన నభా నటేష్ ఇస్మార్ట్ పోరి అనిపించుకున్నారు. రాబోయే రోజుల్లో ఈ ముద్దుగుమ్మ దున్నేస్తారని అంతా అనుకున్నారు. ఆ తర్వాత నభా నటేష్ చేసిన డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ వంటి చిత్రాలు ఫ్లాప్ అయ్యాయి.

ఫ్లాప్స్ వచ్చినా హీరోయిన్లు ఎక్కడో ఒక చోట కనిపిస్తారు. కానీ దాదాపు ఏడాది పాటు నభా నటేష్ కనిపించకపోవడంతో ఆమెకు ఏమైందా అని అభిమానులు షాక్ అయ్యారు. తనకు యాక్సిడెంట్ జరిగిందని.. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో కొన్ని సర్జరీలు కూడా చేయాల్సి వచ్చిందని స్వయంగా నభా నటేష్ సోషల్ మీడియా ద్వారా చెప్పడంతో అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదం కారణంగా శారీరకంగా, మానసికంగా ఎంతో బాధను అనుభవించానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభూలో హీరోయిన్‌గా నటిస్తున్న నభా నటేష్ ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఆమె తరచుగా తన వ్యక్తిగత వివరాలు, సినిమాల డిటెయిల్స్‌ను అప్‌డేట్ చేస్తుంటారు. తాజాగా బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ డ్రెస్‌లో డీప్ నెక్ అందాలను చూపిస్తూ ఆమె చేసిన ఫోటో షూట్ కుర్రాళ్లకు సెగలు రేపుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంకేందుకు ఆలస్యం మీరూ ఓ లుక్కేయండి.




# అక్కినేని కోడలా మజాకా.. నేషనల్ లో కాదు.. ఇంటర్నేషనల్ లెవెల్ లో..!



శోభితా ధూళిపాళ్ల.. ఈ అమ్మడు పేరు తెలియని సిని ప్రియులుండరు. ఒకప్పుడు నటిగా, తెలుగు అమ్మాయిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఇటీవల అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్ మెంట్ చేసుకుని అక్కినేని కోడలిగా పరిచయమయ్యింది. ఈ ఎంగేజ్ మెంట్ తరువాత శోభితా మోస్ట్ పాపులర్ సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుపై మరింత ఫోకస్ పెరిగింది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఓ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ అయింది. స్టేట్ లెవల్, నేషనల్ లెవల్ ఫిల్మీ అవార్స్ కో కాదు. ఇంటర్నేషనల్ అవార్డుకు నామినేట్ అయింది. ఇంతకీ అక్కినేని కోడలు ఏ అవార్డుకు నామినేట్ అయ్యిందంటే?

బాలీవుడ్ మూవీతో ఫేమస్ అయినా శోభిత వాస్తవానికి తెలుగు అమ్మాయే. కాలేజ్ డేస్ లోనే మోడలింగ్ లోకి అడుగుపెట్టింది శోభిత. ఇండియాలో ప్రముఖ మోడల్స్ శోభిత పేరు తెచ్చుకుంది. శోభిత బ్యూటీ కంటెస్ట్ ల్లో పాల్గొని పలు టైటిట్ లను సొంతం చేసుకుంది. ఆ తరువాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శోభిత. తొలిసారి విక్కీ విశాల్ హీరోగా అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రూపొందిన 'రామన్ రాఘవ్ 2.0' మూవీలో నటించింది. ఆ తర్వాత 'చెఫ్','కళాకంది'అనే హిందీ చిత్రాల్లో తన నటనతో మెప్పించింది. తరువాత అడివి శేష్ హీరోగా నటించిన 'గూఢచారి'తో టాలీవుడ్ అడుగుపెట్టింది శోభితా. మేడ్ ఇన్ హెవెన్, ది నైట్ మేనేజర్, మేజర్ మూవీస్ తో తెగ పాపులారిటీ సంపాదించుకుంది.

ఇదెలా ఉంటే.. శోభిత దూళిపాళ్ల.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డుల నామినేషన్స్ లో నిలిచింది. ఈ ఏదాడి ఎమ్మీ అవార్డులను ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అందజేస్తుంది. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల ఈవెంట్ యూఎస్‌లోని న్యూయార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ కు ఇండియన్ కమెడియన్, నటుడు వీర్ దాస్ తొలిసారి వ్యాఖ్యతగా వ్యవహరించనున్నారు. 14 విభాగాల్లో అందజేసే ఈ అవార్డు కోసం ఈ ఏడాది 21 దేశాల నుంచి 56 మంది నామినేషన్స్‌లో ఉన్నారు.

అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, శోభితా ధూళిపాళ్ల నటించిన వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్' .. ఎమ్మీ అవార్డ్స్ 2024 లో బెస్ట్ డ్రామా సిరీస్ విభాగంలోనామినేట్ అయ్యింది. ఈ సిరీస్ లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్) (ఫ్రాన్స్), ది న్యూస్ రీడర్ - సీజన్ 2 (ఆస్ట్రేలియా), ఐయోసి ఎల్ ఎస్పియా అర్రెపెంటిడో - సీజన్ 2 (అర్జెంటీనా)లు ఈ అవార్డు కోసం పోటీపడుతున్నాయి. మరోవైపు.. 14 కేటగిరిలలో భారత్ నుంచి ఎన్నికైన.. మొదటి సిరీస్ గా రికార్డ్ సృష్టించింది. దీంతో చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ డ్రామా సిరీస్ కు అవార్డు దక్కుతుందో లేదో చూడాలి.

# 'కిస్సిక్' రెమ్యునరేషన్ .. అన్ని కాంట్రవర్సీలకు ఇచ్చిపడేసిన శ్రీలీల



భారతీయ చిత్ర పరిశ్రమలో స్పెషల్ సాంగ్స్ కి ఒక సెపరేట్ లీగ్ ఉంటుంది అని చెప్పాలి. పలు సినిమాలకి హైప్ ని ఇచ్చేది కూడా దాదాపు పాటలే అని చెప్పడంలో కూడా ఎలాంటి సందేహం లేదు. ఇపుడు వస్తున్న పలు భారీ చిత్రాల్లో దాదాపు ఐటెం సాంగ్ లేకుండా ఆ మూవీ పూర్తి కావడం లేదు. అలా ఇపుడు మొత్తం పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్న సినిమా ఏదన్నా ఉంది అంటే అది ఖచ్చితంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం పుష్ప 2 అని చెప్పొచ్చు.

దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా కోసం టాలీవుడ్‌తో పాటు యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్, దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ అంటే అదిరిపోయే సాంగ్స్‌కి పెట్టింది పేరు. ఇక సుకుమార్ అంటే ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్ . ఓ రకంగా అల్లు అర్జున్ ని పాన్ ఇండియా ఆడియెన్స్ కి రీచ్ అయ్యేలా చేసింది ఈ పాటలే అని చెప్పాలి. ఇలా పుష్ప 1 లో ఊ అంటావా సాంగ్ పాన్ ఇండియా సినిమాని షేక్ చేస్తే ఇపుడు పార్ట్ 2 కి కిస్సిక్ అనే సాంగ్ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

ఈ సాంగ్ లో టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల మెరిసింది. కిస్సిక్ సాంగ్ కోసం శ్రీలీల కంటే ముందు చాలా మంది హిందీ హీరోయిన్స్ పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఫైనల్ గా మేకర్స్ మాత్రం శ్రీలీల దగ్గర ఆగారు. బాలీవుడ్ బ్యూటీలను కూడా పక్కనపెట్టి శ్రీలీలనే ఈ ఆఫర్ వరించడం వెనుక రీజన్ ఏంటని సినీ వర్గాలు చర్చించుకున్నాయి. ఇందులో తేలింది ఏంటంటే ఆమె చాలా తక్కువ రెమ్యునరేషన్ తీసుకోవడమేనట. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు జాన్వీ కపూర్, శ్రద్దా కపూర్ లు 3 కోట్లు, 4 కోట్లు అడిగితే శ్రీలీలా మాత్రం కేవలం 1 కోటికే ఐటెం సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

పైగా శ్రీలీల ఇన్నేళ్ల కెరీర్ లో మొదటిసారి ఐటెం సాంగ్ ని కూడా ఒప్పుకోవడం అది కూడా అల్లు అర్జున్ వంటి స్టార్ హీరో పక్కన కావడంతో సినిమాకు బూస్ట్ వచ్చింది. ఇపుడు ఈ రెండు అంశాలపై కూడా శ్రీలీల క్లారిటీ ఇచ్చింది. శ్రీలీల ఈ సాంగ్ కోసం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదట. ప్రస్తుతానికి జీరో రెమ్యునరేషన్ తోనే సాంగ్ ని చేసింది అని తేలిపోయింది. ఇక దీనితో పాటుగా అసలు ఐటెం సాంగ్ ఎందుకు ఓకే చేసిందో కూడా రివీల్ చేసింది.

తనకి చాలా ఐటెం సాంగ్స్ చేయమని ఆఫర్స్ వచ్చాయని.. కానీ అవన్నీ రిజెక్ట్ చేసి పుష్పకి మాత్రమే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పింది. ఇదెందుకు అంటే పుష్ప 2 సాంగ్ మాత్రం తనకి మామూలు సాంగ్ లా అనిపించలేదట. అందుకే ఈ సాంగ్‌కి వెంటనే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పుకొచ్చింది. ఈ లెక్కన కిస్సిక్ సాంగ్ మాత్రం శ్రీలీలని గట్టిగానే ఎగ్జైట్ చేసింది అని చెప్పాలి. కానీ తనకి మాత్రం సమంతకి వచ్చిన రేంజ్ మార్కులు ఇంకా పడలేదు. మరి చూడాలి ఫుల్ సాంగ్ వచ్చాక ఎలా ఉంటుంది అని అనేది.

# దేవకీ నందన వాసుదేవ రివ్యూ అండ్ రేటింగ్

ఈ కథ పురాణాల నుంచి కొన్ని పాత్రలను, థీమ్ ని ఆధారంగా చేసుకొని సెటప్ చేయబడింది. కంసరాజు(దేవదత్త నాగ్) మహా క్రూరుడు తనకి ఎవరు ఎదురెళ్ళినా, వెళ్లాలనే ఆలోచన వచ్చినా కూడా వారికి చివరికి మిగిలేది మరణమే. అలాంటి వాడికి ఓ రోజు కాశీలో మరణగండం అది కూడా అతని సొంత చెల్లెలు మూడో సంతానం వల్ల కలిగే బిడ్డ మూలాన జరుగుతుంది అని చెబుతాడు. అంతే దీనితో కోపంతో ముందు తన చెల్లెలి భర్తని క్రూరంగా చంపేస్తాడు.

దీనితో తన చెల్లెలి భర్తకి తమ్ముడు.. కంసరాజుపై పెట్టిన పోలీసు కేసుతో 21 ఏళ్ళు తాను జైల్లో ఉండాల్సి వస్తుంది. ఈ 21 ఏళ్ల గ్యాప్ లో తనని చంపే మూడో సంతానం పుడుతుందా? అది ఏ రూపంలో ఉంటుంది. ఈ సమయంలో సత్య (మానస వారణాసి) ఎవరు? తనతో కృష్ణ(అశోక్ గల్లా) ప్రేమలో ఎలా పడతాడు? జైల్లో నుంచి బయటకి వచ్చిన కంసరాజుకి కృష్ణ దగ్గరవుతాడు. కంసరాజుకి కృష్ణకి ఏమన్నా సంబంధం ఉంటుందా? కంసరాజు చెల్లెలు దాచిన రహస్యం ఏంటి? చివరికి కంసరాజు మరణిస్తాడా లేదా? అనేవి సినిమాలో అసలు కథ.

ఇటీవల టాలీవుడ్ సహా సౌత్ నుంచి వస్తున్న మైథలాజి టచ్ ఉన్న చిత్రాలకి ఎలాంటి ఆదరణ దక్కుతుందో చూస్తున్నాం. ఈ దేవకీ నందన వాసుదేవ కూడా ఇదే కోణంలో అది కూడా సెన్సేషనల్ హిట్ హను మాన్ ని అందించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథతో వచ్చింది. అయితే ఇది మాత్రం ఆ మిగతా సినిమాల తరహాలో ఆకట్టుకోవడంలో విఫలం అయ్యిందని చెప్పడంలో సందేహం లేదు.

ట్రైలర్ లో చూపినట్టుగా ఓ ఇంట్రెస్టింగ్ స్టార్ సినిమాలో కూడా మొదలవుతుంది. దీనితో ఆడియెన్స్ లోనూ చూడాలన్న ఆసక్తి కూడా పెరుగుతుంది. కానీ మెల్లగా సినిమాలో ప్రొసీడింగ్స్ చూస్తూ ఉంటే మాత్రం నీరసం రాక మానదు. సినిమాలో నడుస్తున్న కథనం కారణంగా కొన్ని సీన్స్ ఓవర్ డ్రమాటిక్ గా చాలా అవుట్ డేటెడ్ గా కనిపిస్తాయి. వీటితో సినిమా చూస్తున్నంతసేపు పరమ బోరింగ్ ఫ్లిక్ చూస్తున్న అనుభూతి కలుగక మానదు. అయితే ఈ తరహా సినిమాలో మరీ అన్నీ బోరింగ్ ఎలిమెంట్సేనా అంటే కొన్ని ట్విస్ట్ లు మాత్రం బాగున్నాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ బ్లాక్ అండ్ క్లైమాక్స్ బ్లాక్ బాగా అనిపిస్తాయి.

సినిమాలో నటీనటుల ఎంపిక, కొందరి ఓవర్ యాక్షన్ లు అయితే అసలేం సినిమా తీశారు అనిపిస్తుంది. యువ హీరోలు మాస్ ఇమేజ్ కోసం తమకి మించిన రోల్స్ చేసినట్టుగా కూడా అశోక్ గల్లా పాత్ర చూస్తే అనిపిస్తుంది. సినిమాలో ఓవర్ డైలాగులు అనవసరం అనిపిస్తాయి. లైన్ లో మాత్రమే పస ఉంది కానీ కథనం నడిపిన తీరు మాత్రం దారుణంగా అనిపిస్తుంది. దర్శకుడు ఈ విషయంలో మరిన్ని జాగ్రత్తలు వహించాల్సింది. ఇంకా సినిమాలో లవ్ ట్రాక్ అలాగే ఎమోషన్స్ కూడా అసలు వర్కౌట్ కావు. ఒక మూస ధోరణిలో పాత చింతకాయ పచ్చడి సినిమా చూస్తున్న భావన ఈ సినిమా చూస్తున్నంతసేపు ఆడియెన్స్ మైండ్ లో రన్ అవుతుంది.

నటీనటుల విషయానికి వస్తే.. 'హీరో' అనే సినిమాలో డీసెంట్ ఎంట్రీ ఇచ్చిన అశోక్ గల్లా అందులో మంచి స్క్రీన్ ప్రెజెన్స్ తో కనిపించాడు. ఈ సినిమాలో పూర్తిగా మాస్ హీరో అయ్యిపోవాలి అని చేసే ప్రయత్నం మాత్రం సరిగ్గా సాగలేదు. తన లుక్స్ వరకు బాగున్నాయి. కానీ తనపై ఫైట్ సీన్స్ లాంటివి చాలా ఓవర్ గా అనిపిస్తాయి. ఓ పెద్ద బల్క్ బాడీ ఉన్న హీరోలు చేయాల్సిన ఫైట్స్ ని తనతో చేయించినట్టు అనిపిస్తుంది.

హీరోయిన్ మానస వారణాసి తన రోల్ లో హెూమ్లీ లుక్స్ లో కనిపిస్తుంది. తన నటన పర్వాలేదు కానీ ఇంకా ఇంప్రూవ్ కావాల్సి ఉంది. ఇక వీరితో పాటుగా ఆదిపురుష్ సినిమాలో హనుమంతుని రోల్ చేసిన బాలీవుడ్ నటుడు




దేవదత్త నాగే మాత్రం విలన్ గా అదరగొడతారు. ఆదిపురుష్ లో ఎంతో సౌమ్యంగా, గంభీరంగా కనిపించిన తాను ఈ సినిమాలో విలన్ గా అత్యంత క్రూరంగా విలనిజాన్ని ఉట్టి పడేలా చూపించారు. తనకి ఈ తరహా విలన్ రోల్స్ పడితే ఇంకా బాగుంటుంది ఏమో. ఇక వీరు మినహా ఝాన్సీ, దేవయాని తమ పాత్రల్లో బాగానే చేశారు. గెటప్ శ్రీను, శత్రులు నవ్విస్తారు.

సాంకేతిక వర్గానికి వస్తే .. మైథలాజికల్ టచ్ ఉన్న సినిమాలకి ఎలానో ఖర్చు ఉంటుంది. కాగా ఈ చిత్రానికి కూడా మేకర్స్ పెట్టిన ఖర్చు విజువల్స్ లో కనిపిస్తుంది. అయితే కొన్ని సీన్స్ లో వి ఎఫ్ ఎక్స్ ఇంకా నాచురల్ గా ఉండాల్సింది. అలాగే సినిమాటోగ్రఫీలో ఒక మాస్ చిత్రానికి కావాల్సిన విజువల్స్ ని అందించారు. భీమ్స్ సంగీతం పర్వాలేదు ఇంకొంచెం బెటర్ గా ఉండాల్సింది. ఎడిటింగ్ వర్క్ లో చెప్పడానికి ఏమి లేదు. చాలా వరకు పనికిరాని బోరింగ్ సన్నివేశాలే ఉన్నాయి . సో తాను ఎన్ని కటింగులు వేసినా ఈ సినిమాని కాపాడడం కొంచెం కష్టమే. సోమినేని రామకృష్ణ నిర్మాణం వహించారు. తన ఖర్చు సినిమాలో కనిపిస్తుంది కానీ ఆ ఖర్చుకి సరైన ఫలితాన్ని అందుకోవడంలో మిస్ ఫైర్ అయ్యింది.

ఇక ఫైనల్ గా చెప్పొచ్చేది ఏంటంటే.. రెండో సినిమాకే మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలని చాలా మందికి ఉండొచ్చు. కానీ ఆ మాస్ ని వెతుక్కుంటూ వెళ్లే ప్రయాణంలో అశోక్ గల్లా నటుడుగా పర్వాలేదు కానీ ఇంకా కష్టపడాల్సి ఉంది. సినిమా థీమ్ ఓకే అనిపిస్తుంది. అలాగే కొన్ని ట్విస్ట్ లు ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ మైథలాజి టచ్ కొంచెం బాగా అనిపిస్తాయి. కానీ సినిమా తెరకెక్కించే విధానంలో అస్సలు పస లేదు. చాలా బోరింగ్ ట్రీట్మెంట్ తో ఒక అవుట్ డేటెడ్ సినిమా చూస్తున్న ఫీలింగ్ ని ఈ "దేవకీ నందన వాసుదేవ" మిగులుస్తుంది. సో ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకి అంత రుచించదు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com